విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.18.12.2018.**

**మరింత జవాబుదారితనంగా నూతనంగా నిర్మించిన "సెంట్రల్ కంప్లైంట్ సెల్"**

ది.18.12.2018న విజయవాడ పోలీస్ కమీషనర్ కార్యలయంలో ఆధునిక మౌలిక సదుపాయాలు, సాంకేతిక ఏర్పాటు కలిగిన సెంట్రల్ కంప్లైంట్ సెల్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ, హోమ్ శ్రీమతి ఏ.ఆర్.అనురాధా ఐపిఎస్ గారు ప్రారంభించగా ఏపి పోలీస్ హౌసింగ్ బోర్డు ఛైర్మన్ శ్రీ కె.నాగుల్ మీరా మరియు ఏపి పోలీస్ హౌసింగ్ ఏసి & ఎం.డి. శ్రీ పి.వి.సునీల్‌కుమార్ ఐపిఎస్ గార్ల హజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.డి.తిరుమలరావు ఐపిఎస్ గారి అధ్యక్షతన వహించడం జరిగింది. ఈ అధునాతన సెంట్రల్ కంప్లైంట్ సెల్" (సిసిసి) విభాగం పించేందుకు మరింత జవాబుదారితనం అనుగుణంగా తీర్చిదిద్దడం జరిగింది.

-సెంట్రల్ కంప్లైంట్ సెల్‌కు ఫిర్యాదు చేసే వ్యక్తి యొక్క ఫొటో మరియు వివారాలను సూచిస్తూ ఈ కంప్లైంట్ సెల్‌లో సాఫ్ట్ వేర్‌లో నమోదు చేసి ఫిర్యాదు దారుడు ఏ అధికారిని కలవాలి అనేది సూచిస్తూ ఒక రశీదును ఇవ్వడం జరుగుతుంది.

-అంతే కాకుండా ఆ ఫిర్యాదుపై ఎటువంటి చర్యలు తీసుకున్నది అనే పూర్తి వివరాలు ఈ సెంట్రల్ కంప్లైంట్ సెల్‌లో నమోదు చేయబడుతుంది.

-ఈ "సెంట్రల్ కంప్లైంట్ సెల్"లో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు ఏ అధికారికి పంపినది ఆ ఫిర్యాదుపై ఏమి చర్యలు తీసుకున్నది అనేది ఎప్పటి కప్పుడు పూర్తి సమీక్ష చేసి, సమాచారంను దీనిలో పొందుపరుస్తారు.

-నమోదు కాబడిన ఫిర్యాదుపై అధికారులు సత్వర చర్యలు తీసుకునేలాగా దోహద పడటమే కాకుండా ఫిర్యాదు దారునికి తన ఫిర్యాదుపై తీసుకున్న చర్యలను గూర్చిన పూర్తి సమాచారాన్ని అందిస్తూ మరింత జవాబుదారితనంగా ఈ వ్యవస్థ పని చేస్తుంది.

-- xx --